ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండలపరిధిలోని పులిగిల్ల గ్రామంలో బండారునర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించింది.మూడేండ్ల కింద నర్సమ్మ భర్త కూడా మరణించడంతో వారి కుటుంబానికి పెద్దదిక్కు ఎవరూ లేకపోవడంతో డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఉదార స్వభావంతో ఆమె కుమారుడైన బండారి భిక్షపతికి రూ.10 వేల ఆర్థికసాయాన్ని గ్రామశాఖ అధ్యక్షుడు బుగ్గ వెంకటేశంచేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండారుఎల్లయ్య, మాజీ సర్పంచ్ వేములమల్లయ్య యూత్ కాంగ్రెస్‌అధ్యక్షుడు వడ్డేమాన్ దేవేందర్, పాశంస్వామి, జక్కిడి చంద్రారెడ్డి, బోడ భిక్షపతి, వాకిటి సంజీవ, మేర్గు కృష్ణ, బుగ్గ మనోజ్, బుగ్గమల్లయ్య, బండారపు నరేష్, బండారు ప్రశాంత్, పర్వతం రాజు తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
సోమవారం 10 ఏప్రిల్ 2023

మాదాపూర్‌లో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలంలోని మాదాపూర్ గ్రామంలో యువకుల ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మొదటి రోజు ప్రజలందరికీ మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలకు దాహం తీర్చి తమ వంతు సహాయాన్ని అందించాలన్న ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటుచేశామన్నారు.ఈ కార్యక్రమంలో పాముల వెంకటేష్,పోతరాజు మహేష్, ఎరుకలశ్రీకాంత్,బద్రిసాయి,పాములప్రవీణ్, లోకుల అక్షయ్, పాములపర్తి సంతోష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టిక్కెట్ నాకే...

- అధిష్టానం నుండి స్పష్టమైన హామీ
- పార్టీకి వెన్నుపోటు పొడుస్తున్న కొంతమంది వెధవలు
- టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే టిక్కెట్ అధిష్టానం తనకే ఖరారు చేసిందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని సర్వేల్ గ్రామంలో ఉమ్మడి గ్రామపంచాయతీ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం, ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కొంతమంది వెధవలు పార్టీలో ఉంటూనే పార్టీ కార్యకర్తలను తప్పుదోవపట్టించి పార్టీకి వెన్నుపోటు పొడిచేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు.అట్లాంటి వెధవలు మనస్సు మార్చుకొని పార్టీలో కొనసాగాలి..లేదా పార్టీ వీడి వెళ్లిపోవాలని హితవు పలికారు.ఈనెల 30 తర్వాత రాష్ట్రంలో ఎప్పుడైనా సాధారణ ఎన్నికలు రావొచ్చన్నారు.ఇకనుండి తాను మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.ఘర్ వాపసి కార్యక్రమం పేరుతో ఇతర పార్టీలోకి వెళ్లిన వారిని తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకొచ్చేందుకు ఇక్కడ నుండే కృషి చేస్తానన్నారు.ఉపఎన్నికలకు ముందు బీజేపీలో చేరిన కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలను పార్టీలోకి శాలువా కప్పి ఆహ్వానించారు.బీజేపీ,బీఆర్ఎస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేకవిధానాలపై యుద్ధం చేయడానికి తాను సిద్ధంగా ఉంటానన్నారు.వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.అభివృద్ధిలో వెనకబడిన మునుగోడును ముందుకు తీసుకపోయేందుకే తాను వచ్చానన్నారు.గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు మోడీ ప్రధాన కారణమన్నారు.పేదల పొట్ట గొట్టి ఆదాని అంబానీలకు దోచి పెడుతున్నారని విమర్శించారు.పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుక లేకుండా చేసేందుకు రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేశారని తెలిపారు.దేశంలో ఎవరు ప్రశ్నించినా ఇలాగే చేసి ప్రజాస్వామాన్ని ఖూనీ చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఇందిరమ్మ హయాంలో ఇండ్లు కట్టించి, రోడ్లు వేయించి, భూములు పంచారని ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఇంటింటికి తిరిగి పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రూప్-1 పేపర్ లీక్ కేసీఆర్ కుటుంబమెడకు చుట్టుకోకుండా ఎస్సెస్సీ పేపర్ లీక్‌ను తెరపైకి తెచ్చారన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఏపూరి సతీష్, మానుపాటి సతీష్, ఎస్కే షబ్బీర్‌అలీ, రిటైర్ ప్రిన్సిపాల్ చిలకరాజు భిక్షపతి, మునుగోడు మండలఅధ్యక్షులు సురివినర్సింహ, చౌటుప్పల్ అధ్యక్షులు దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, సర్వేలు ఉపసర్పంచ్ బాలగోనిబక్కులు, జక్కిడి పలు గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



వంద పడకల ఆస్పత్రి నాంపల్లికి కేటాయించాలి

- సీపీఐ (ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

నవతెలంగాణ-నాంపల్లి

మునుగోడు ఉప ఎన్నికల్లో హామీ ప్రకారం నియోజకవర్గనికి100 పడకల ఆస్పత్రిని నాంపల్లి మండల కేంద్రంలో నిర్మించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాంపల్లి మండల కేంద్రంలో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయడం వలన వైద్య సేవలకు దూర ప్రాంతాలకు వెళ్తున్న నాంపల్లి పరిసర మండలాలైన చింతపల్లి, మర్రిగూడ, చండూరు, గట్టుప్పల, గుర్రంపోడు సుమారు 149 గ్రామాల పైగా ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలు అది చేరువగా అందుబాటులోకి వస్తాయన్నారు. నాంపల్లి మండలానికి ఆస్పత్రిని కేటాయించలేని పక్షాన నిరాహార దీక్షలు, ధర్నాలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, వెంకటయ్య సత్తయ్య పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబాన్ని విమర్శించడం కోసమే మోడీ సభ

- అధికారిక కార్యక్రమాలు రాజకీయాలు తగునా..
- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్

ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబాన్ని విమర్శించడం కోసమే ప్రధాని నరేంద్రమోడీ హైదరాబాదులో సభ పెట్టుకున్నారని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారిక కార్యక్రమాలలో రాజకీయాలు మాట్లాడడం ప్రధాని మోడీకే చెల్లుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఏమి చేశారో చెప్పని మోడీ కేసీఆర్ కుటుంబంపై విమర్శలు చేయడానికి తెలంగాణకు వస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయన్న సత్యాన్ని దేశ ప్రజలు ఎన్నడో గ్రహించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ నాయకులు లీకు వీరులయ్యారని ఆరోపించారు. విద్యార్థుల జీవితలతో చెలగాట ఆడుతున్న దొంగను పట్టుకొని దేశ ప్రధాని శభాష్ అనడం సిగ్గుమాలిన చర్యగా పేర్కొన్నారు. బీజేపీ నాయకులు చేసిన తప్పులకు త్వరలోనే తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. వచ్చే ఎన్నికలలో తెలంగాణలో బండి సంజయ్, అరవింద్, కిషన్‌రెడ్డిలకు డిపాజిట్ కూడా దక్కదన్నారు. రానున్న ఎన్నికల్లో దేశ ప్రజలు బీజేపీకి తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, నాయకులు సోమ యాదగిరి, మాదా నగేష్‌గౌడ్,



పెండెం సదానందం, బానోతు వెంకన్న, రాచకొండ శ్రవణ్, గుర్రం గణేష్, నడికుడి వెంకటేశ్వర్లు, ఢైద పరమేశం, రాచకొండ వెంకన్న, ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, ఎస్‌ఎం. వలి పాల్గొన్నారు.



అలగడప టోల్ గెట్ వద్ద ఉద్రిక్తత

- చెక్ పోస్ట్‌తో నిలిచిపోయిన లారీలు
- ధాన్యం తరలింపుకు అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఆలగడప చిల్లేపల్లి టోల్గేట్ వద్ద ఆదివారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇతర జిల్లాలకు చెందిన ధాన్యం లారీలను మిర్యాలగూడ వైపుకు రానివ్వకుండా పోలీస్, రెవెన్యూ అధికారులు అడ్డుకోవడంతో సుమారు 150 కుపైగా ధాన్యం లారీలు టోల్గేట్ వద్ద నిలిచిపోయాయి. శనివారం రాత్రి నుంచి ధాన్యం లారీలను అడ్డుకోవడంతో డ్రైవర్లు ఆందోళనకు దిగారు. అలాగే చెక్‌పోస్ట్ వద్ద ఉన్న అధికారులతో వాగ్వివాదం చేశారు. లారీలలో పచ్చిధాన్యం ఉన్నందున వెంటనే మిల్లులకు తరలించకపోతే కుళ్లిపోయి నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా పక్క జిల్లాలకు చెందిన ధాన్యం లారీలను అడ్డగించడం ఎంతవరకు సమంజసం అని రైతులు ప్రశ్నిస్తున్నారు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి తమ ధాన్యం మిల్లులకు తరలించే అవకాశం కల్పించాలని వేడుకుంటున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలనుసారం లారీలను అనుమతించారు. కాగా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలైన రామాపురం, మేళ్లచెరువు చెక్‌పోస్టుల వద్ద ఆపకపోవడం, జిల్లా సరిహద్దులో లారీలు ఆపడం ఎంతవరకు సమజసం అని లారీ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు.

ఐకేపీ సెంటర్లను వెంటనే ప్రారంభించాలి



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

యాసంగి వరిధాన్యం కొనుగోలు కోసం వెంటనే ఐకేపీ సెంటర్లను ప్రారంభించాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి ధర్మార్జున్ ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం తెలంగాణ జనసమితి కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.యాసంగి వరిపొలాలు కోసి రైతులు కల్లాల్లో కుప్పలు పోసి ఐకేపీ సెంటర్ల కోసం ఎదురు చూస్తున్నారన్నారు.ఉరుములు, మెరుపులతో రోజు రోజుకూ వాతావరణం మారుతుండడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. అన్ని సౌకర్యాలు సమకూర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి షరతులు లేకుండా వరిధాన్యం కొనుగోలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో జనసమితి రైతు జిల్లా కోకన్వీనర్ ఆంగోతు సూర్యనారాయణ ,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చులకూరి గోపి,కట్టెల గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల:తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఐకేపీకేంద్రాలను ప్రారంభించాలని, దళారుల చేతిలో రైతులు మోసపోకుండా చూడాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్‌కుమార్ కోరారు.ఆదివారం నేరేడుచర్ల మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించి రైతులు పంట పొలాల్లో కోసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. గ్రామాలలో వరికోతలు ప్రారంభమై 15 రోజులవుతున్నా ప్రభుత్వం ఐకేపీ సెంటర్లను ప్రారంభించకపోవడం శోచనీయమన్నారు. అన్ని గ్రామాలలో యుద్ధ ప్రతిపాదికన ఐకేపీ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతాంగం పండించిన



వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు.అకాలవర్షానికి పంటనష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.20వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెద్దపంగ ఉపేందర్, మండలఅధ్యక్షులు తకెళ్ళనాగార్జున, మండల కన్వీనర్ సురేష్‌బాబు, బీవీఫ్ నియోజకవర్గ కన్వీనర్ అమరావరపుప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

సర్వీసు నుండి తప్పించడాన్ని పున పరిశీలించాలి

- తెలంగాణ మైనార్టీ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ బడేసాబ్

నవతెలంగాణ-సూర్యాపేట

పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో భాగంగా హిందీ పరీక్ష రోజు పేపర్ లీకేజీ బాధ్యులుగా చేస్తూ సబియా మల్వత్ అనే ఉపాధ్యాయురాలిని సర్వీస్ నుంచి తప్పించడాన్ని పునర్‌పరిశీలించాలని తెలంగాణ మైనార్టీ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ బడే సాబ్,ప్రధాన కార్యదర్శి షేక్‌జాఫర్ ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం స్థానిక సంఘం కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.భద్రత సిబ్బంది కళ్ళు కప్పి ఒక వ్యక్తి రహస్యంగా పేపర్ ఫోటోలు తీసి ఇతరులకు చేరవేయడం ఇన్విజిలేటర్ తప్పిదం కాదని పేర్కొన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయురాలిని సర్వీస్ నుంచి తొలగించడం ద్వారా పెద్దశిక్ష వేయడం సరికాదన్నారు.అనుకోకుండా జరిగిన తప్పిదమేనని, దీనిలో ఇన్విజిలేటర్ ప్రోద్భలం లేదని దీనిపై పునర్‌పరిశీలించి డిస్మిస్‌ను ఎత్తివేయాలని కోరారు.ఈ సమావేశంలో షేక్‌జమీరుద్దీన్, ట్రెజరర్ మహమ్మద్ జానీపాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాజామైనుద్దీన్,మహ్మద్‌హబీబుద్దీన్, జాయింట్ సెక్రెటరీ, ఉపాధ్యక్షురాలు రుక్సర్‌సుల్తానా, షేక్ రెహనా తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- అఖిలపక్ష సమావేశంలో పలువురు నాయకులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం పట్ల ప్రభుత్వ నిర్వహిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో కాంగ్రెస్, టీడీపీ, టీజేఏసీ, రైతు సంఘం, ప్రజా సంఘాల నాయకులు అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దుబ్బాక నర్సింహారెడ్డి, టీడీపీ నల్లగొండ నియోజకవర్గం ఇన్‌చార్జి ఎల్ వీ. యాదవ్‌లు మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేడు జిల్లా కలక్టరేట్ ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వత ఇప్పటివరకు సుమారు 6వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, వారి కుటుంబాలను ఆదుకోవడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందని పలువురు అఖిలపక్షం నాయకులు విమర్శించారు. రాష్ట్రంలో వెంటనే ఐకేపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు పన్నాల గోపాల్‌రెడ్డి, దుడుకు లక్ష్మీనారాయణ, పర్వతాలు, తేలు రవి, బొంత వెంకటయ్య, సూరెడ్డి సరస్వతి, వైస్ ఎంపీపీ జిల్లేపల్లి పరమేష్, అల్లి సుభాష్‌యాదవ్, జాన్‌రెడ్డి, భాగ్య వెంకటరెడ్డి, ఎంపీటీసీ గిరిచైతన్య పనస శంకర్, చర్లపల్లి గౌతమ్, మర్రి మదన్, పగిళ్ళ శివ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



మల్లన్నకల్యాణమహోత్సవానికి హాజరైన హరిశంకర్‌గౌడ్

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని గొలనుకొండ గ్రామంలో లగ్గానికుమార్ ఇంటి ఆవరణలో జరిగిన మల్లన్న కల్యాణమహోత్సవానికి బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్ హాజరై పూజలు నిర్వహించారు.అనంతరం పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తండా యాదగిరి, బూతు అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు శ్రీధర్‌రెడ్డి, హరిబాబు, క్రాంతి, ఉదయ్‌కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబా భవాని లిఫ్టుతో నేరేడు గొమ్ము సస్యశ్యామలం



- ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ట్రైకార్ చైర్మెన్ రామచందర్ నాయక్, ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలోని నేరేడుగొమ్ము మండలంలో రూ.184.56 కోట్లతో నిర్మిస్తున్న అంబా భవాని లిఫ్టు వల్ల నేరేడు గోమ్ము మండలం సస్యశ్యామలం అవుతుందని ట్రైకా చైర్మెన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే, రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. నియోజకవర్గంలోని నేరేడుగొమ్ము మండల బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం దేవరకొండ పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలలో మరోసారి విజయం సాధించేందుకు పార్టీ కార్యకర్తలు, నేతలు, సమన్వయంతో పనిచేసి ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ సర్కారు ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్, బీజేపీలను నిలదీయాలని చెప్పారు. దేశ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించిన సీఎం కేసీఆర్ పాత్ర కీలకం కానుందని తెలిపారు. ఆత్మీయ సమ్మేళ నాలు పార్టీ శ్రేణులలో ఐక్యతను పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. అనంతరం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలకు సంబంధించిన సీఎం కేసీఆర్ అందించిన సందేశాన్ని కార్యకర్తలకు చదివి వినిపించారు. మండల పార్టీ అధ్యక్షులు లోకసాని తిరుపతయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ బాణావత్ పద్మ హనుమాన్ నాయక్, జెడ్పీటీసీ కేతావత్ బాలునాయక్, పిఎసిఎస్ చైర్మెన్ ముక్కామల బాలయ్య, వైస్ ఎంపీపీ ఆర్య కంటి ముత్యాలమ్మ రాములు, టీవీయస్.రెడ్డి, కేతావత్తు రవీందర్, బైరెడ్డి కొండల్‌రెడ్డి, పాషా, బాలు, వెంకటయ్య, వాంకునావత్ బిక్కు నాయక్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, నరేష్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై కత్తితో దాడి ఆసుపత్రికి తరలింపు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



పైలాన్ కాలనీ చెందిన మేదరి గోపాల్ అనే వ్యక్తిపై కండల అజయ్ కత్తితో దాడికి పాల్పడి గాయపర్చిన ఘటన నాగార్జునసాగర్‌లో ఆదివారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పైలాన్ కాలానికి చెందిన మేదరి గోపాల్ తన పందిని మిర్యాలగూడకు చెందిన కండల అజయ్ దొంగతనంగా అపహరించుకొని ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అడ్డగించి ప్రశ్నించినందుకు అజయ్ తన వద్ద ఉన్న కత్తితో గోపాల్‌పై దాడి చేసి గాయపర్చినట్లు తెలిపారు. గాయపడ్డ క్షతగాత్రున్ని హిల్ కాలనీ కమలా నెహ్రూ ఆస్పత్రికి తరలించగా డాక్టర్ల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వ్యక్తి తండ్రి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-బీబీనగర్

క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడ్తాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగళ్‌రెడ్డి అన్నారు. ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్లను ఆయన స్థానిక నాయకులు రామాంజనేయులుగౌడ్, మల్లగారి శ్రీనివాస్‌లతో కలిసి క్రీడలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక, ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు.యువత గెలుపోటములను సమదృష్టితో స్వీకరించే మనస్తత్వాన్ని ఏర్పరచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సామలవేణు, పొట్టఅంజి, రాఘవేందర్, శ్రీశైలం, మంగలింగేష్, గౌరవ అధ్యక్షులు కాసులరఘునందన్‌గౌడ్, అధ్యక్షుడు ఎండి మోహిన్, తుమ్మలనర్సింహారెడ్డి, ఎలుగుల నరేందర్, నిర్వాహకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాజ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగిద్దాం

నవతెలంగాణ-తిరుమలగిరి



భారతదేశ మొట్టమొదటి సామాజిక ఉద్యమకారుడు సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలేను గౌరవించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని మహాత్మా జ్యోతిబాపూలే జయంతి ఉత్సవ కమిటీ కోఆర్డినేటర్ తన్నీరు రాంప్రభు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిఏడాది పటిష్టాత్మకంగా నిర్వహించే మహాత్మా జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలకు కోఆర్డినేటర్‌గా నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు కృషిచేసిన మహనీయుడు గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే 197వ జయంతిని ఈ నెల 11న ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు హైదరాబాదులోని రవీంద్రభారతిలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. తనకు కోఆర్డినేటర్ అవకాశం కల్పించినటువంటి బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు, బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌కు ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బలగం చిత్రప్రదర్శన

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్‌కేంద్రంలోని మాలిపురంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సాయంత్రం 8 గంటల సమయాన నక్కలనరసయ్య జ్ఞాపకార్థం క్లబ్ ఆధ్వర్యంలో,ఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బలగం చిత్రం ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి ఐతా శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్‌కుమార్, పద్మారెడ్డి, కాకి వెంకటరెడ్డి,సోమేష్,కృష్ణమాచారి, లయన్ నక్కల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ



12న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చండూర్

ఈ నెల 12 న బీఆర్సీ ఫంక్షన్ హాల్‌లో జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయాలని టీఆర్ టీయూ జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రహదారి బంగ్లాలో జరిగిన కొండాపురం, పుల్లేంల, బంగారిగడ్డ, దోనిపాముల ఎంపీటీసీల పరిధిలోని గ్రామాల బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో బొడ్డు సతీష్, వుజ్జిని అనిల్‌రావు, ఎత్తపు మధుసూధన్‌రావు, కురుపాటి సుదర్శన్, మాధగోని వెంకటేశం, పెద్దగోని వెంకన్న, గడ్డం నర్సింహ, సర్పంచ్‌లు, నల్ల లింగయ్య, పల్లె వెంకటయ్య, నందికొండ నర్సిరెడ్డి, దాసరి స్వామి, గిరి లింగస్వామి, జక్కుల రవీందర్, మరెడ్డి నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేలం పాట

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెల్మినేడు గ్రామ శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం ఒక సంవత్సర కాలం పాటు కొబ్బరికాయలు, పూజా సామాగ్రీ, కూల్ డ్రింక్స్ అమ్ముకొను హక్కు, కొబ్బరి సేకరించుకొను హక్కు కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వార ఈ నెల 11న మంగళవారం బహిరంగ వేలం పాట నిర్వహించటం జరుగుతుందని దేవస్థానం అధికారి అంబటి నాగిరెడ్డి తెలిపారు. బహిరంగ వేలం పాటలో పాల్గొనుటకు ఆసక్తి గలవారు ముందుగా రూ. 2,00,000 ల డీడీగాని, నగదు గాని చెల్లించాలని అన్నారు. బహిరంగ వేలము పాట పూర్తి అయిన వెంటనే హెచ్చు పాటదారుని, రెండవ హెచ్చు పాటదారుని డిపాజిట్ తప్ప మిగతావారి డిపాజిట్లు వెంటనే తిరిగి ఇవ్వబడతాయన్నారు. హెచ్చు పాటదారుడు వేలం పాట ముగిసిన 48 గంటల్లో డిపాజిట్ రూసుము కలుపుకొని 1/2 వంతు చెల్లించాలని తెలిపారు.

నర్రా రాఘవరెడ్డి జీవితం ఆదర్శనీయం

నవతెలంగాణ-నకిరేకల్

ప్రజల పక్షపాతి, నిజాయితీకి నిలువుటద్దం అమరజీవి నర్ర రాఘవరెడ్డి జీవితం ఆదర్శనీయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ


నకిరేకల్

సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఆరుసార్లు గెలుపొందిన రాఘవరెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సాగు తాగునీటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో సాగు తాగునీటితో పాటు విద్య, వైద్యం కోసం, పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం కృషి చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజా సమస్యలను శాసనసభలో ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఒప్పించి వాటి పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం కోసం పోరాటమే మార్గమని కార్యకర్తలకు సూచించిన మహా నాయకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల


నార్కట్‌పల్లి

పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్‌గౌడ్, వంటేపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, నాయకులు, చెన్నబోయిన నాగమణి, యానాల కృష్ణారెడ్డి, సైదులు, పన్నాల శశికళ, కొప్పుల అంజయ్య, పుట్ట సత్తయ్య, సాకుంట్ల నరసింహ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : నకిరేకల్ మాజీ శాసనసభ్యులు ప్రజల ఆదర్శనేత నర్రా రాఘవరెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు శ్రీరామోజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం నర్రా రాఘవరెడ్డి ఎనిమిదో వర్ధంతి సందర్భంగా నార్కట్‌పల్లి పట్టణంలోని సీపీఐ(ఎం) ఆఫీసులో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, చింతపల్లి బయన్న కొప్పు శ్రవణ్, సోమనబోయిన సైదులు, భగవంతరెడ్డి, మంద గోపాల్, దండు రవి, ఆమనగంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : ప్రజల పక్షపాతి అమరజీవి నర్రా రాఘవరెడ్డి జీవితం ఆదర్శనీయమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో ఆదివారం రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడారు. ఈ


వట్టిపర్తి, సీపీఐ(ఎం)నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ..

కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులుఅవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి ఆరూరి శీను, మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు, ఐతరాజు నర్సింహ, మేడి సుగుణమ్మ, మెట్టు నర్సింహ, గుడిసె లక్ష్మి నారాయణ, మాజీ సర్పంచ్ బూరుగు క్రిష్ణ వేణి, చింతపల్లి క్రిష్ణయ్య, నర్రా బిక్షం రెడ్డి, కొంపెల్లి రమేష్,


చిట్యాల

సిరిఫంగి యాదయ్య, పర్నె లక్ష్మమ్మ, బూర్గు యాదయ్య తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సీపీఐ(ఎం) జెండాను పార్టీ సీనియర్ నాయకులు గుత్తా లక్ష్మి నర్సింహారెడ్డి ఆవిష్కరించి రాఘవరెడ్డికి నివాళు లర్పించారు.

వెలిమినేడు గ్రామంలో

మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి వర్ధంతి వెలిమినేడులో సీపీఐ(ఎం) గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆరూరి శ్రీనులతో కలిసి రాఘవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొంతల చంద్రారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నెలికంటి నరసింహ, అరూరి శంబయ్య, నాతి వెంకట్రామయ్య, శాఖ కార్యదర్శి పంది నరేష్, ఆరూరి నరసింహ, మామిడి రాములు, రాంరెడ్డి బసవయ్య, సతీరెడ్డి, కిరణ్, చంద్రయ్య, ప్రణీత్, దుర్గయ్య, కందటి ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రవీందర్ ఆధ్వర్యంలో..

మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా ఆదివారం నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దైదా రవీందర్ చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని రాఘవరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, గార్లపాటి రవీందర్ రెడ్డివట్టిమర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు మేడి శ్రీనివాస్ , గుండ్రంపల్లి ఎంపిటిసి దుబ్బ కుమారస్వామి, వణిపాకల మాజీ సర్పంచ్ కట్టంగూరు మల్లేష్, మండల నాయకులు సత్యం, సిరగోని నరేష్, అంజన పతి, సాయి, రాము కుమార్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వట్టిమర్తి గ్రామస్తులు..

చిట్యాలమండలం వట్టిమర్తి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా గ్రామ ప్రజా ప్రతినిధులు


చిట్యాల

విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్, అక్కినపల్లి భీష్మచారి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దామనూరి గోపాల్, రాచమల్ల రాంప్రసాద్, మునుగోటి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో...

మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి నిస్వార్థ రాజకీయాలు నేటి


కట్టంగూర్

తరానికి ఆదర్శనీయమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య అన్నారు. నర్రా రాఘవరెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల వట్టిమర్తి గ్రామంలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వట్టిమర్తి మాజీ సర్పంచ్ బూరుగు కృష్ణవేణి విజయ్‌కుమార్, నల్లగొండ పట్టణ కమిటీ సభ్యులు దండెంపల్లి సరోజ, గంజి నాగరాజు, బోడ,యిస్తారి రుద్రాక్ష శేఖర్, సలివొజు సైదాచారి, కనగల్లు మండల కమిటీ సభ్యులు కానుగు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మాజీ శాసనసభ్యులు రాఘవరెడ్డి 8వ వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మురారి మోహన్, చిలుమల రామస్వామి, గడగోజు రవీంద్రచారి, ఉట్కూరు యాదయ్య, దండంపెల్లి శీను, రామకృష్ణ, నాగులపాటి మల్లేష్, పందుల లింగయ్య, ముస్కుమారయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మద్దతుధరకు ధాన్యం కొనుగోలు చేయాలి

- తక్షణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వరి పంటకు ప్రకటించిన మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే బోర్ల కింద సాగుచేసిన వరి ధాన్యం కటింగ్ చేస్తున్నారని చెప్పారు. ఆయకట్టు ప్రాంతంలో కూడా వరి కోతలు ప్రారంభించిన ప్రభుత్వం నేటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు మధ్య దళారీలకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేద వ్యక్తం చేశారు. ఇప్పటికే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దశలవారీగా రైతు ఉద్యమాలు చేస్తున్నామని తెలిపారు. రైతాంగ సమస్యలపై సీపీఐ(ఎం) స్వతంత్రంగా ఉద్యమం చేపడతుందని పేర్కొన్నారు. తక్షణమే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోతే పెద్ద ఎత్తున రైతుల సమీకరించి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. తక్షణమే జిల్లాస్థాయిలో రాజకీయ పార్టీలతో, రైతు సంఘాలతో, మిల్లర్లతో జాయింట్ సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

పేదల కడుపు నింపేలా కేసీఆర్ పాలన

- తెలంగాణ వచ్చాకే వ్యవసాయం పండుగలా మారింది
- మరొకసారి కారుకు అవకాశం ఇవ్వాలి
- మే ఒకటి నుండి ఇంటింటి కార్యక్రమం
- ఆత్మీయ సమ్మేళనంలో జెడ్పీ చైర్మెన్ బండ, ఎమ్మెల్యే కంచర్ల

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

పేదల కడుపు నింపే విధంగా కేసీఆర్ పాలన కొనసాగుతుందని జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండలో వన్ టౌన్ పరిధిలోని ఇరవై ఒక్క వార్డులకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం దేవరకొండ రోడ్‌లోని రెడ్డి హాస్టల్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ నాయకత్వంలో ఏర్పడ్డాక తెలంగాణ రాకముందు లోవోల్టేజి సమస్యతో



ట్రాన్స్ఫార్మర్లో మోటర్లు కాలిపోయి, వ్యవసాయ రంగం అస్తవ్యస్తంగా ఉండేదన్నారు. తెలంగాణ వచ్చాక వ్యవసాయం పండుగలా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నల్గొండ నియోజకవర్గం అగ్రస్థానంలో పంటలు దిగుబడి చేసిందని తెలిపారు. కేసీఆర్ సర్కారు అన్ని వర్గాల ప్రజల కడుపులు నింపుకుంటూ పోతుంటే మోడీ ప్రభుత్వం కడుపున కొట్టుకుంటూ పోతుందని విమర్శించారు. నల్లగొండ పట్టణంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కేవలం 25 శాతం మాత్రమేనని ఇంకా 70 శాతం పనులు చేయాల్సి ఉందని తెలిపారు. జరుగుతున్న అభివృద్ధి ఇదే రకంగా కొనసాగాలన్న మరిన్ని నిధులు నల్గొండకి రావాలన్న సీఎం కేసీఆర్‌ను మరోసారి గెలిపించాలని తెలిపారు. మే 1వ తేదీ నుండి ప్రతి ఇంటికి, గడపగడపకి భూపాల్ అన్న పేరుతో వస్తున్నానని మరోసారి దీవించి నల్లగొండ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముందు గడియారం చౌరస్తా నుండి రెడ్డి హాస్టల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్‌వలి, నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్, సీనియర్ నాయకులు సుంకరి మల్లేష్ గౌడ్, చీర పంకజ్ యాదవ్, కటికం సత్తయ్య గౌడ్, ఫరీదోద్దీన్,కనగల్ ఎంపీపీ ఎస్‌కే. కరీం పాషా, మాజీ ఆర్వో మాలే శరణ్యరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, జమాల్ ఖాద్రి, సింగిల్ విండో చైర్మెన్‌లు అలకుంట్ల నాగారత్నం రాజు, పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కార్యదర్శులు, సందినేని జనార్దన్ రావు, కాసం శేఖర్, అన్వర్ షబ్బీర్, జాఫర్, పట్టణ యూత్ కమిటీ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ దుబ్బరూప,మామిడి పద్మసరోజ,కత్తుల సంధ్య,గాలి రాధిక, పలువురు కౌన్సిలర్‌లు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

శరవేగంగా నియోజకవర్గ అభివృద్ధి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైయినేజీ తోపాటు పలు అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలో విజయ గార్డెన్స్‌లో నిర్వహించిన ఎర్రగండ్లపల్లి, తిరుగండ్లపల్లి, మర్రిగూడ, దామెర భీమనపల్లి, వట్టిపల్లి ఎంపీటీసీ పరిధి గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని త్వరితగా పూర్తి చేపిస్తానని, ప్రజలు అధైర్యపడవద్దన్నారు. కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి బలం అని, అందరూ ఒక బలగంలా ఐక్యమత్యంతో పనిచేసి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ..పార్టీ బలో పేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దంటు జగదీశ్వర్, మండల పార్టీ అధ్యక్షుడు తోటకూరి శంకర్, మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్, వైస్ ఎంపీపీ కట్కూరు వెంకటేశం, రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అయితగోని వెంకటయ్య,మండల, జిల్లా నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి తరలిన సీపీఐ(ఎం) నాయకులు


నల్లగొండకలెక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆదివారం జరుగుతున్న సీపీఐ(ఎం), సీపీఐ ఉమ్మడి రాష్ట్రస్థాయి సమావేశానికి నల్లగొండ పట్టణం నుండి సీపీఐ(ఎం) నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యతిరేక విధానాలపై కమ్యూనిస్టు పార్టీలన్నీ ఐక్యంగా ప్రజా పోరాటాలు నిర్వహించడానికి భవిష్యత్ కార్యాచరణ ఈ సమావేశంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్ముతు దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర, ఉపాధి హామీ రక్షణ కోసం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ రద్దుకై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు, కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులేషన్, పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ తరలి వెళ్లే వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు తుమ్మల పద్మ, పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, దండంపల్లి సరోజ, గంజి నాగరాజు బోడ ఇస్తారి, రుద్రాక్షి శేఖర్ సలివొజు సైదాచారి, కానుగు లింగస్వామి తదితరులు ఉన్నారు.


మర్రిగూడ

మర్రిగూడ : హైదరాబాదులో వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ బహిరంగ సభకు ఆదివారం సీపీఐ(ఎం) నాంపల్లి, మర్రిగూడ మండలాల నాయకులు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, కొమ్ము లక్ష్మయ్య, మైల సత్తయ్య, ఎడ్ల లక్ష్మయ్య, ఎడ్ల సత్తయ్య, ఒట్టికోటి పాండు తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబసభ్యులకు పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నరసింహపురం గ్రామానికి చెందిన కందికంటి నవీన్, నకిరేకల్ పట్టణంలోని 12వ వార్డుకు చెందిన సంద్ర యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా కట్టంగూరు మండలం మునుకుంట్ల గ్రామానికి చెందిన జీ.గణేష్ మృతిచెందగా ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



దాహార్తిని తీర్చడం అభినందనీయం

నవతెలంగాణ-నకిరేకల్

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం నకిరేకల్ పట్టణంలో వేమారపు వెంకటసుబ్బయ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రాన్ని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మెన్ నేతి విద్యాసాగర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవా కార్యక్రమంలో భాగంగా వేమారపు నర్సింహులు చలివేంద్రాని ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



నిఘానేత్రాల ఏర్పాటుకు ఆర్థికసాయం

నవతెలంగాణ-మునుగోడు

శాంతి భద్రతల నిర్వహణలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారింది. నేరాలను కంట్రోల్ చేయాలన్నా, నేరగాలను పట్టుకోవాలన్నా సీసీ కెమెరాలు ఆధారమవుతుండడంతో పట్టణాలలో ఎన్నో కేసులలో కీలకంగా ఉపయోగపడిన సీసీ కెమెరాలను తమ గ్రామంలో కూడా ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన వెదిరే మేఘరెడ్డి శనివారం రాత్రి తమ తల్లి వెదిరే పూలమ్మ జ్ఞాపకార్థం సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.లక్ష 50వేలు ప్రకటించి తక్షణమే లక్ష రూపాయలు సర్పంచ్ జాల వెంకన్న యాదవ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మునుగోడు ఎస్సై సతీష్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ జాల వెంకన్నయాదవ్ మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వెదిరే మేఘరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వీరమళ్ళ పురుషోత్తంగౌడ్, బోయపర్తి సురేందర్, బోయపర్తి సైదులు, నేలికంటి యాదయ్య, వీరమళ్ళ అశోక్, బిజ్జిని కుమార్, దాం భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఎండలో తల్లిదండ్రుల అవస్థలు



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి సాగర్ రోడ్‌లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలకు రెండవ ఆదివారం కావడంతో విద్యార్థినీల తల్లిదండ్రులు విద్యార్థినులను కలిసి పోయేందుకు పాఠశాల వద్దకు అధిక సంఖ్యలో వచ్చారు. ఈ సందర్భంగా వాచ్మెన్ లోనికి అనుమతి లేదని గేటు తీయకపోవడంతో గంటల తరబడి పాఠశాల గేటు ముందే నడి ఎండలో నిలబడి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లగా ప్రిన్సిపల్ ఫోన్లో ఈ వారం పిల్లలను కలిసేందుకు అనుమతి లేదని ప్రతి విద్యార్థిని తల్లిదండ్రులకి ఫోన్లో మెసేజ్లు పంపామని చెప్పారు. దీంతో విద్యార్థులకు తీసుకొచ్చిన ఆహారాన్ని తల్లిదండ్రులు తిని వెనుతిరిగి నరాశతో వెళ్లారు.

పూలే జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్లుగా విజయ్, మల్లికార్జున్

నవతెలంగాణ-మునుగోడు





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా మునుగోడుకు చెందిన బీసీ ఉద్యమకారుడు, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్, మునుగోడు మండలం బీరెల్లిగూడెం గ్రామానికి చెందిన బూడిద మల్లికార్జున్ యాదవ్‌ను నియమిస్తూ బీసీ సంక్షేమ మంత్రి గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు బీసీ సంక్షేమశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పూలే ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌లుగా నియమితులైన వారు మాట్లాడుతూ...తమ సేవలను గుర్తించి రాష్ట్ర కన్వీనర్‌లుగా ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. పూలేఆలోచన విధానాలు, భావజాల వ్యాప్తి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ నెల 11 వ తేదీన రవీంద్రభారతిలో జరిగే పూలే జయంతిని విజయవంతం చేయాలని, ప్రతి గ్రామంలో, మండల కేంద్రంలో జయంతి కార్యక్రమాలు చేయాలని కోరారు. అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చండూరు వాసుకి ఎకోస్పేస్లో అవార్డు

నవతెలంగాణ-చండూర్



చండూరు మండల వాసికి బెంగళూరులో ఎకోస్పేస్లో అవార్డు వరించింది. మండలంలోని బంగారుగడ్డ సర్పంచి కుమారుడు పల్లె సంతోష్‌కుమార్ నారత రేసింగ్ కాంపిటేషన్‌లో బ్రాంచ్ మెడల్ బెంగళూరులోని ఎకోస్పేస్లో అవార్డు సాధించాడు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించి బెంగళూరులో అవార్డు తీసుకోవటం గ్రామ ప్రజలు చాలా గర్వంగా, బంగారుగడ్డ గ్రామం పేరు నిలబెట్టడం గర్వంగా ఉందని పలువురు కొనియాడారు.

జార్జిరెడ్డి వర్ధంతి సభల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్



ఉస్మానియా అరుణతార జార్జిరెడ్డి 51వ వర్ధంతి సభల పోస్టర్‌ను ఆదివారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ మాజీ జిల్లా నాయకులు అంబటి చిరంజీవి, డివిజన్ నాయకులు అనిల్ కుమార్ మాట్లాడారు. ఈనెల పది నుండి 14 వరకు దేశవ్యాప్తంగా జరిగే జార్జి వర్ధంతి సభలను జయప్రదం చేయాలని కోరారు. విద్యార్థి, యువతరం జార్జి స్ఫూర్తితో కదం తొక్కాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పిట్టల అనిల్, నవీన్, జానీ, రాంబాబు, గణేష్, శాంతి కుమార్ పాల్గొన్నారు.

గౌడ సంఘం అధ్యక్షునిగా శేఖర్‌గౌడ్

నవతెలంగాణ-చండూర్

చండూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అధ్యక్షుని ఎన్నికల్లో మున్సిపల్ కేంద్రానికి చెందిన భీమనపల్లి శేఖర్‌గౌడ్‌ని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గౌడ సంఘం అభివృద్ధికి తోడ్పడతానని, కంఠమహేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మిస్తానని, కమిటీ హాల్ నిర్మిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ గౌరవ అధ్యక్షులు గోపాల్‌గౌడ్, బోడ రామలింగం, పందుల వెంకటేశం, మోగదాల దశరథ, హిమగిరి, సరికొండ వెంకన్న పాలకురు శీను, మోగదాల వెంకన్న, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ధర్నాను జయప్రదం చేయండి

చండూర్ : నేడు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ ఊశయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన చండూరులో విలేకరులతో మాట్లాడుతూ డబల్ బెడ్రూం ఇంటి స్థలాలు ఉండి ఇల్లు నిర్మించుకోవడానికి ఆరు లక్షల ఇవ్వాలని ,ఇల్లు స్థలాలు లేనివారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఉపాధి హామీ పథకంలో పనిచేసిన వారికి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ఉపాధి హామీ కూలీలకు రోజువారి వేతనం 600 రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో తలారి ముత్తయ్య, నకరకంటి యాదయ్య, రాసాల రమేష్, బద్దుల లింగయ్య, కాటపల్లి శ్రీను, జక్కలి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
సోమవారం 10 ఏప్రిల్ 2023



పంటల పరిశీలన

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షానికి నేల పాలైన పంటలను మండల వ్యవసాయశాఖ అధికారి పీ.గణేష్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలకు ఎంత నష్టం వాటిల్లిందని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. మొత్తం మండలంలో వరి పంట 1,045 ఎకరాల్లో, 115 ఎకరాల్లో మామిడి, 25 ఎకరాలలో నిమ్మ పంటలు దెబ్బతిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రమ్య, తేజ, సాయిరాజ్, రైతులు దోమల బాలమల్లు, తరాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఈస్టర్ వేడుకలు

నవతెలంగాణ-చివ్వెంల

మండల కేంద్రంలోని ఆదివారం మన్నాచర్చిలో పాస్టర్ సామ్యేల్ ఎస్తేర్ రాణి ఆధ్వర్యంలో ఈస్టర్ ఆరాధన జరిపించారు.బెన్నీ , విన్నీ సారథ్యంలో సంగీత పరిచర్య పాటలతో ఆకట్టుకున్నారు.అదేవిధంగా ఖాశింపేట బేతెస్థ ప్రార్థన మందిరంలో బిషప్ డా దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈస్టర్ ఆరాధన జరిపించి మాట్లాడారు. అనంతరం ఈస్టర్ ఆరాధనకు హాజరైన క్రిస్టియన్ సోదరులకు విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మన్నా చర్చ్ సంఘస్తులు, బేతెస్థ ప్రార్థన మందిరం సంఘస్తులు పాల్గొన్నారు.



ప్రజలకు ఆర్ఎంపీలు మెరుగైన వైద్య సేవలందించాలి

• **డీఎంహెచ్ఓ కోటాచలం**

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆర్ఎంపీలు మెరుగైన వైద్య సేవలందించాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు.జిల్లా అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీనర్సయ్య అధ్యక్షతన ఆదివారం స్థానిక ఐఎంఎ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన తెలంగాణ ఆర్ఎంపీ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా 11వ మహాసభలో ఆయన మాట్లాడారు.ఆర్ఎంపీలందరికి మండలాలలో, గ్రామాలలో సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తామన్నారు.గుండెపోటు వచ్చిన సమయంలో చేయాల్సిన సీపీఆర్‌పై అవగాహన కల్పించారు.గుండెనొప్పి వచ్చిన వ్యక్తి చాతిమీద గట్టిగా అదుముతూ, నోటిలోకి గాలిని పంపింగ్ చేయాలని చేసి చూపించారు.గ్రామాల్లో ఆపదలో ఉన్న ప్రజలకు గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స చేసి ఎంతోమంది పేదల ప్రాణాలు కాపాడుతున్నారని, వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా కేసారం నందు సంఘ భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఆర్ఎంపీ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 428ని అమలు చేసి గ్రామీణ వైద్యులకు కమ్యూనిటీ పారా మెడికల్ శిక్షణ ఇచ్చి ,గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు.వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, పసునూరి సత్యనారాయణ,ఎండి.గఫార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి రాజేందర్, రహమతుల్లా, చిలువేరు చంద్రయ్య, బెల్లంకొండ డాంగెగౌడ్, ఎల్లె వెంకటేశ్వర్లు, జెర్రిపోతుల లక్ష్మణ్‌గౌడ్, గూకంటి రాజబాబురెడ్డి, ఎస్.కృష్ణ, రవీంద్రాచారి,బండారు వీరన్న, కుమ్మరివెంకన్న, ఎస్‌కె నాగుల్‌మీరా, రేసు ఉపేందర్, ఆశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నూతనకల్

34 సంవత్సరాల కింద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసించిన 1988-89 విద్యా సంవత్సరపు విద్యార్థిని విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఐఎల్ఆర్ ఫంక్షన్‌హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అలనాటి తీపి జ్ఞాపకాలను, మధుర స్మృతులను గుర్తు చేసుకొని పాలు పంచుకున్నారు.ఆనాటి ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఆనాటి విద్యార్థులు మాట్లాడుతూ తమకు ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించినందువల్లే ఈరోజు ప్రతిఒక్కరూ ఉన్నతమైన స్థానాలలో ఉన్నామన్నారు.పదవ తరగతిలో 135 మంది విద్యార్థులు విద్యను అభ్యసించగా వారందరూ 34 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలవడం ఎంతో ఆనందంగా భావించారు.ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు హనుమంతరావు, జగదీష్, మస్తాన్, మోహన్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గౌడ కుటుంబాలకు గౌడబంధు ఇవ్వాలి

నవతెలంగాణ-మోతె

గౌడకుటుంబాలకు గౌడబంధు అందేవిధంగా చూడాలని గౌడ జనహక్కుల పోరాట సమితికోదాడ నియోజకవర్గ అధ్యక్షులు కారింగుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.ఆదివారం ఆయన హైదరాబాద్‌లో గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్టె విజయ్ కుమారునిగౌడ్‌ను కలిసి ఆయనతో మాట్లాడారు.రాష్ట్రంలో 40 లక్షల మంది గౌడకులస్తులు ఉన్నారన్నారు. జనాభా ప్రాతిపదికన రాజకీయంగా రిజర్వేషన్ కల్పించాలని కోరారు.గౌడ కులస్తులందరికీ ఐడీ కార్డులు ఇవ్వాలని కోరారు.45 ఏండ్లు నిండిన గీత కార్మికులకు రూ.2 వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూములలో తాటి ఈత మొక్కలను పెంచి వృత్తిని రక్షించాలని కోరారు గౌడ సొసైటీలకు సొసైటీల పేరా రిజిస్ట్రేషన్ చేయించారని కోరారు.వైన్‌షాపులలో ప్రస్తుతం గౌడులకు 15 శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఆ కోటాను 30శాతం పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సిద్దలూరి నారాయణ వర్కింగ్ ప్రెసిడెంట్ చౌగోని శ్రీనివాస్‌గౌడ్, బి.బుచ్చయ్యగౌడ్, ఆత్మకూరుఎస్,మోతె మండల అధ్యక్షులు జలగం మల్లేష్,మామిడి సీతారాములు పాల్గొన్నారు.

విద్యలో మానవీయ కోణం అవసరం

• **ఆచార్య హరగోపాల్**

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యలో మానవీయ కోణం అవసరం అని ప్రొఫెసర్ హరి గోపాల్, ఐఏఎస్ రిటైర్డ్ చక్రవాణి అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని కేఎల్ఆర్ ఏవెన్యూలోని తేజ విద్యాలయ జరిగిన విద్యాకార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో ప్రశ్నించే సామర్థ్యం పెంచాలని కోరారు. మహిళలను గౌరవించడం, పిల్లలను అధ్యాపకులు ప్రేమతో విద్య నేర్పటం చేయాలని, సామాజిక సమానత, తోటి వారికి సహాయం చేసే భావజాలం పెంచావని సమకాలీన పాఠశాల విద్యలో మార్పులు సమాజంపై ప్రభావం అనే అంశం మీద మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తేజ విద్యాలయ చైర్మెన్ సోమిరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



వీరయ్యకు నివాళులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి గద్దల వెంకన్న తండ్రి గద్దల వీరయ్య మరణించారు. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి సభ్యులు ఒంటెద్దు నరసింహారెడ్డి ఆయన గృహానికి వెళ్లి వీరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మామిడి అంజయ్య, మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, పొదిల నాగార్జున, గ్రామ ఉపసర్పంచ్ కొండేటి రాంబాబు, మేకల శ్రీను, గ్రామ అధ్యక్షులు జగన్, ప్రభాకర్‌రెడ్డి, నగేష్, ప్రణయ్, బోనయ్య జానయ్య షఫీ, సోషల్ మీడియా రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలి



నవతెలంగాణ-గరిడేపల్లి

స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కుర్ర గోపి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రిజర్వేషన్ కల్పించే విషయంలో సీఎం కేసీఆర్‌కి ఉన్న అడ్డంకులు ఏమిటో స్పష్టం చేయాలని, రిజర్వేషన్ కల్పిస్తే మరోసారి ప్రగతి భవన్‌కు లేకుంటే పర్మినెంట్‌గా ఫామ్‌హౌస్‌కి పంపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లూరి ఈదయ్యబాబు, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు ధరావత్ రవీందర్, సంఘం నాయకులు సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీలకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కమ్యూనిటీ పారామెడికల్ శిక్షణ పూర్తి చేసిన ఆర్ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యులకు న్యాయం చేయాలని ఆర్ఎంపీ, పీఎంపీల రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గట్లా రమాశంకర్ అన్నారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీవో నెంబర్ 428 సవరించి కమ్యూనిటీ పారామెడికల్ శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందించాలన్నారు. ఆర్ఎంపీల వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీలకు గ్రామీణ వైద్యులందరికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీపీఆర్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం డివిజన్ అధ్యక్షుడు ఎస్‌కే. మన్సూర్ అలీ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ఐక్యమత్యంతో ఉండి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు భుజంగారావు, గౌరవ అధ్యక్షుడు ఎస్‌కే. బాబు, చింతలపాలెం, మేళ్లచెరువు, మఠంపల్లి, హుజూర్‌నగర్, గరిడేపల్లి మండలాల అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.వెంకటేశ్వర్లు, రాంబాబు, మధిర బ్రహ్మారెడ్డి, కే .సాంబశివరావు, ఎస్‌కే.షంశుద్దీన్, పీ.నాగయ్య, సన్నిధి వెంకటేశ్వర్లు, ఎస్‌కే.మేర మోయునుద్దీన్, అంజయ్య, బాలాసింగ్, కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణకు మోడీ చేసిందేమీ నిల్

• **ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్**

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలంగాణ రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం చేసిందేమీలేదని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.పట్టణంలోని దుర్గా పురం అశోక్‌నగర్ వాసవి హైట్స్‌లో బీఆర్ఎస్ పట్టణ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పట్టణ ప్రజలందరూ ఆత్మీయ సమ్మేళనానికి పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ప్రజాసంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలవు తున్నాయంటూ కితాబిచ్చారు. గులాబీ జెండాను ఎగురవేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు కృతనిశ్చయంతో అంకితభావంతో పని చేస్తున్నాయన్నారు.దేశ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించిన కేసీఆర్ పాత్ర కీలకం కానుందన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ దాడులను కేంద్ర ప్రభుత్వం తమ స్వార్థ రాజకీయాల కోసం ఏవిధంగా ఉపయోగించుకుంటున్నదో ప్రజలకు తెలియజేయాలని కోరారు.తెలంగాణ ప్రగతి ప్రస్థానం, తెలంగాణ రాష్ట్రం అవిర్భవించక ముందున్న పరిస్థితులు, రాష్ట్ర ఏర్పడ్డాక మారిన ముఖచిత్రం వంటి అంశాలను స్పృశించుకుంటూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానాన్ని కార్యకర్తలకు అర్థమయ్యే విధంగా వివరించారు.

చలివేంద్రం ఏర్పాటు చేయడం ప్రశంసనీయం

• **డీఎస్పీ నాగభూషణం**

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ ముద్దుబిడ్డ సినీ హీరో సుమన్ పేరుతో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమని డీఎస్పీ నాగభూషణం అన్నారు.ఆదివారం స్థానిక కోర్టు చౌరస్తా వద్ద సుమన్ యువసేన జిల్లా అధ్యక్షులు గుండా వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఏడేండ్లుగా తన అభిమాన హీరో పేరుతో చలివేంద్రం ఏర్పాటు చేసి వేసవి కాలంలో బాటసారుల సౌకర్యార్థం ఎండలు మండిపోతున్న వేళ మంచినీరు మజ్జిగ ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహించాలని ఆకాంక్షించారు. ఇంత మంచి సేవా కార్యక్రమం నిర్వహిస్తున్న సుమన్ యువసేన సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోండ్రాల అశోక్, ప్రధానకార్యదర్శి పోలబోయిన నర్సయ్యయాదవ్, ఆర్యవైశ్య సంఘంజిల్లా ప్రధానకార్యదర్శి బండారురాజా, పట్టణ సీఐ రాజశేఖర్, ఎస్ఐ క్రాంతికుమార్, గోపారపు రాజు, బొల్లం సురేష్, తల్లాడ వెంకటేశ్వరరావు, బోనగిరి విజయ్‌కుమార్, షీలా కర్నాటిరంగయ్య, పాలవరపు రాజేష్, ఉప్పల శ్రవణ్‌కుమార్, గుడిపాటి రమేష్, యామా రవికిరణ్,వనమా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోదాడ పట్టణం, కోదాడ మండలం, అనంతగిరి, చిలుకూరు మండలాలకు చెందిన 217 మంది సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.70,60,000 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తోందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, టౌన్ పార్టీ అధ్యక్షులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పట్టణ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, సొసైటీ చైర్మెన్, ప్రజా ప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రజక అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా గుండారపు శ్రీను

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని 42వ వార్డు రజక అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా గుండారపు శ్రీను, ఉపాధ్యక్షులుగా ఎల్లుట్ల చంద్రయ్య, కోశాధికారిగా సట్టు శంకర్, సహాయ కార్యదర్శిగా నున్న సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శి పదవికి ఇరువురు పోటీ పడగా ఎన్నిక అనివార్యమైంది.సట్టు నాగయ్య, గుండెపురి జానయ్యలు ప్రధాన కార్యదర్శి పదవికి ఎన్నికలు పాల్గొనగా మొత్తం 138 ఓట్లకు గాను నాగయ్యకు 44, గుండెపురి జానయ్యకు 93 ఓట్లు రాగా ఒక ఓటు పనికిరాకుండా పోయింది.దీంతో 49 ఓట్ల మెజార్టీతో గుండెపూరి జానయ్య ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ వార్డులో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రతి ఒక్కరికి అందుబాటులో కమిటీ బలోపేతానికి విశేష కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు రజక పెద్దలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





బావిభారత పౌరులు ఎదగడానికి కిండర్ గార్డెన్ విద్య

నవతెలంగాణ-కోదాడరూరల్

పిల్లలను బావి భారత పౌరులుగా ఎదగడానికి కిండర్ గార్డెన్ విద్య ఎంతో దోహదపడుతుందని డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని జయ స్కూల్లో కిండర్ గార్డెన్ విద్యార్థులకు స్నాతకోత్సవ వేడుకలలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, వచ్చిన తల్లిదండ్రులకు కనువిందు చేశారు. అనంతరం కరస్పాండెంట్ జయవేణుగోపాల్ మాట్లాడుతూ..పిల్లలు చిన్న వయస్సు నుండి క్రమశిక్షణతో కూడిన విద్యను ఆట పాటలద్వారా నేర్చుకోవడం ద్వారా చక్కటి పౌరులుగా ఎదగడానికి కిండర్ గార్డెన్ విద్య ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీ ఒకటోవార్డు నెల్లిబండ తండాలో మాజీ ఉపసర్పంచ్ సీనియర్ నాయకుడు గుగులోతు దేశ్య అనారోగ్యానికి గురికావడంతో ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకెపల్లి రఘు నందన్‌రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సంకెపల్లి నరోత్తంరెడ్డి,గుగులోతులాల్, మహేశ్వరం సందీప్, జైరామ్‌నేత, కందుకూరి బాబు, కందుకూరి నర్సింహ నాయుడు,అంగోత్‌లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సమావేశానికి తరలిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-తుంగతుర్తి

హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరుగుతున్న సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర స్థాయి ఉమ్మడి సమావేశానికి ఆదివారం మండలం నుండి సీపీఐ(ఎం) కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, రైతుసంఘం నాయ కులు పల్లా సుదర్శన్, మేడేప్రభాకర్, ముత్తయ్య, సుశీల, రమేష్, సోమయ్య, భద్రయ్య ఉన్నారు.

మోతె: హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో జరుగుతున్న సీపీఐ(ఎం),సీపీఐ రాష్ట్రస్థాయి ఉమ్మడి సమావేశానికి మోతే మండలం నుండి భారీగా సీపీఐ(ఎం) కార్యకర్తలు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గసభ్యులు మట్టిపల్లి సైదులు మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం కోసం రానున్న రోజుల్లో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు నిర్వర్తించాల్సిన కర్తవ్యాలను గురించి ఈ సమావేశాలలో చర్చించనున్నట్లు చెప్పారు.రానున్న ఎన్నికల్లో వామపక్షాలుబలంగా ఉన్న సీట్లలో కలిసి పోటీ చేస్తాయన్నారు.రాష్ట్రంలో మతోన్మాద బీజేపీని ఓడించేందుకు బీఆర్ఎస్‌తో కలిసి రానున్న అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేస్తామన్నారు.తరలివెళ్లిన వారిలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్‌రెడ్డి, మండలకమిటీ సభ్యులు గుంటగాని ఏసు, కక్కిరేణిసత్యనారాయణ,నాగం మల్లయ్య చర్లపల్లి మల్లయ్య బత్తిని వెంకటేశ్వర్లు, బానోతులచ్చీరాం, జిల్లపల్లి నాగయ్య, నాయకులు అనంతులఎల్లయ్య, గురజాల సోమయ్య ఒగ్గు సైదులు, దూదిగాం మధు, ఉప్పుల భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో సీపీఐ,సీపీఐ(ఎం) రాష్ట్రస్థాయి సమావేశానికి సీపీఐ(ఎం) నాయకులు తరలివెళ్లారు.తరలిన వారిలో పార్టీ మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, రైతుసంఘంమండల కార్యదర్శి కడారి లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వనంసోమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు నిర్మల యాకయ్య తదితరులు ఉన్నారు.



తుంగతుర్తిలో...


ఆత్మకూర్ఎస్: మండలం నుండి సీపీఐ(ఎం)నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.తరలిన వారిలో సీపీఐ(ఎం) మండలకార్యదర్శి అవిరే అప్పయ్య, శాఖ కార్యదర్శి తొండలనారాయణ, బత్తినిమల్లయ్య జాని, లింగగిరి శేషగిరి, అవిరెసాయి, పోకబత్తిని వీరయ్యకోన మహేశ్ ఉన్నారు.

పెన్‌పహాడ్ : హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహిస్తున్న సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్రస్థాయి ఉమ్మడి సమావేశానికి మండలం నుండి భారీగా సీపీఐ(ఎం) మండల ముఖ్య నాయకులు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ మాట్లాడారు. తరలి వెళ్ళిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, మండల కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు, మడ్డి అంజిబాబు, ఇరుగు రమేష్, కొండమీది రాములు, లక్కపాక ముత్తయ్య, కొండేటి రాములు, వినోద్, ఒగ్గు వెంకన్న, బుల్లికొండ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మునగాల : హైదరాబాదులో జరిగే సీపీఐ(ఎం), సీపీఐ ఉమ్మడి సమావేశానికి సీపీఐ(ఎం) జిల్లా మండల నాయకులు తరలివెళ్ళారు. అంతకు ముందు పార్టీ సీనియర్ నాయకులు మాజీ శాసన పక్ష నాయకులు నర్రా రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదర మెట్ల వెంకటేశ్వర రావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు ఎస్‌కే. సైదా, వీరబోయిన వెంకన్న, పాల్గొన్నారు.



మునగాలలో..



విగ్రహావిష్కరణ సభను జయప్రదం చేయాలి

ఆలేరురూరల్ :మండలంలోని కొలనుపాక గ్రామంలో మార్చి 11న మహాత్మాజ్యోతిరావుపూలే, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలని బహుజన నాయకులు తుంగకుమార్, గడ్డం నాగరాజు కోరారు.ఆదివారం మండలంలోని కొలనుపాక గ్రామంలో విగ్రహావిష్కరణ సభను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిడాల నర్సింహులు, బహుజన నాయకులు సంపత్‌కుమార్,బంగారయ్య, వెంకటేష్,పరుశ రాములు, రమేష్,మాధవరెడ్డి,భిక్షపతి, లింగం, మధు, నర్సింహులు, నాగరాజు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్‌క్యాన్లు పంపిణీ

నవతెలంగాణ-తుర్కపల్లి



మండలకేంద్రంతో పాటు, ములకలపల్లి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సహకారంతో వాటర్‌క్యాన్లను మాజీ సర్పంచ్, తుర్కపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు సోమోల వెంకటేశం ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆకుల సతీష్‌కుమార్, ఓబీసీ మండల ఉపాధ్యక్షుడు అయిలేష్, ములకలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బాలు యాదవ్ నాయకులు కృష్ణ, జహంగీర్, భిక్షపతి ,రవి యాదవ్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ రాజకీయాలకు నిలువెత్తు రూపం నర్రా

నవతెలంగాణ-రామన్నపేట



నికార్సైన కమ్యూనిస్టు నాయకుడు,నిస్వార్థ రాజకీయాలకు నిలువెత్తు రూపం నర్రా రాఘవరెడ్డి అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు.నకిరేకల్ మాజీ శాసనసభ్యులు నర్రా రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా పార్టీ మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఏక దాటిగా ఆరు సార్లు యంఎల్ఎ గా గెలిచి తన జీవితాన్ని పేద ప్రజలకు అంకితమిచ్చిన ఆదర్శ కమ్యూనిస్టు నేత నర్రా రాఘవరెడ్డి అని కొనియాడారు.కరెంటు లేని గ్రామాలకు కరెంటును అందించి పల్లెల్లో వెలుగులు నింపాడన్నారు. జీతగాండ్ల సంఘం పెట్టి భూస్వామ్య దోపిడికి వ్యతిరేకంగా ప్రజలను ఏకంచేసి పోరాటం నడిపిన యోదుడు అని వారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యలపై చట్టసభల్లో గళం ఎత్తి ప్రభుత్వాల మెడలు వంచిన నాయకులని అన్నారు. విలువల గల రాజకీయాలకు నిర్వచనం చూపి నకిరేకల్ నియోజకవర్గంలో చెదరని ముద్ర వేసిన నర్రాను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శివర్గసభ్యులు బోయినిఆనంద్, గాదె నరేందర్, వైస్ఎంపీపీ నాగటి ఉపేందర్, కందుల హనుమంతు, గన్నెబోయిన విజయభాస్కర్, వేములసైదులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీవి అన్ని అబద్ధాలు, అసత్యపు ప్రచారాలు

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-రామన్నపేట



దేశంలో బీజేపీ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టకపోయినా, దేశ ప్రజల సంక్షేమానికి పాటుపడక చేయకపోయినా అబద్ధపు,అసత్యపు ప్రచారాలతో పబ్బం గడుపుతుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించారు.ఆదివారం మండలంలోనిశోభనా ద్రిపురం గ్రామంలో రూ.20 లక్షల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఏం చేశారో ప్రధానమంత్రి మోడీ రాష్ట్ర ప్రజలకు తెలపకుండా కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడం కోసమే హైదరాబాదులో సభ పెట్టుకున్నారని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు అవుతున్నాయన్న సత్యాన్ని దేశ ప్రజలు ఎప్పుడో గ్రహించారన్నారు.ఆయనకు మద్దతుగా నిలవడానికి, నాయకత్వాన్ని కోరుకుంటూ ప్రజలు ఎదురుచూస్తున్నా రన్నారు.అధికార అహంతోనే బీజేపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తున్నారని, ప్రజల మద్దతుతో కాకుండా ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి అడ్డదారులు 8 రాష్ట్రాలలో అధికారం చేపట్టారన్నారు.బీజేపీ నాయకుల సిగ్గుమాలిన చేష్టలతో దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీఅయ్యిందని విమర్శించారు.అనంతరం మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నీల లింగయ్యను ఇంటికి వెళ్లి మనోధైర్యం కల్పించారు. మైలారం బుచ్చమ్మ దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలేసి కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ గాలయ్య, జెడ్పీటీసీ పున్నలక్ష్మి, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల కిషన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, వివిధ గ్రామాల సర్పంచులు గుత్తా నర్సింహారెడ్డి, , ముత్యాల సుజాత, నాయకులు పున్న జగన్మోహన్, నీలదయాకర్, బందెల రాములు, ముక్కాముల సత్తయ్య, మాజీ సర్పంచ్ బొడిగె చంద్రకళ శ్రీనివాస్, ముక్కాముల నరేందర్, గంగుల రాఘవరెడ్డి, కంచి శంకరయ్య, చల్ల సత్య ప్రకాష్, బొడ్డు అల్లయ్య, మీర్జా వినాయకుల్లాబేగ్ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డుకు చెందిన కొరుటూరి రాములు బీఆర్ఎస్ కార్యకర్త ఇటీవల మృతిచెందగా, అతని భార్య ఆగు కోరుటురి లక్ష్మికి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ప్రమాదబీమా చెక్కును రాష్ట్ర ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి రూ.2 లక్షల విలువైన చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్టమల్లేష్, ఆరో వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు,మాజీ పట్టణ అధ్యక్షులు వెంకటేష్, సెక్రెటరీ జనరల్ కుండే సంపత్, రైతు సమన్వయ సమితి కూళ్ల వెంకటేష్, ఆరో వార్డు అధ్యక్షులు వసపరి బాలయ్య,మాజీ కురుమ సంఘంఅధ్యక్షులు జెట్ట బాలనర్సయ్య, వట్టి పెల్లి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ వట్టిపల్లి లక్ష్మణ్, గంధమల్ల యాదగిరి, పల్లె మహేష్‌గౌడ్, యూత్ అధ్యక్షుడు పత్తి వెంకటేష్,చింతకింది మురళి, ముదిగొండ శ్రీకాంత్, దయ్యాల సంపత్, భరత్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



కంఠమహేశ్వర స్వామి వారి ఉత్సవాలలో డీసీసీబీచైర్మెన్

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట పట్టణం యాదగిరిపల్లిలో ఆదివారం శ్రీ కంఠమహేశ్వర స్వామి వారి ఉత్సవాల సందర్భంగా స్వామి వారిని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్,టెస్కాబ్ వైస్‌చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడసంఘం యాదగిరిపల్లి అధ్యక్షులు సీస క్రిష్ణగౌడ్, గౌడసంఘం ఉపాధ్యక్షులు మిట్ట వెంకటయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బిర్యాని,మెస్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మండలకేంద్రంలో ఆదివారం రైల్వేగేట్ ఆవరణలో సాయి వర్ష బిర్యానీ అండ్ మిస్‌సెంటర్‌ను ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని తెలిపారు.నిర్వాహకులు బింగి గణేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పుట్ట మల్లేశంగౌడ్,గంగుల శ్రీనివాస్, ప్రాథమిక సహకార సంఘంచైర్మెన్ మొగులగాని మల్లేశం, కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ అధ్యక్షులు ఘనగాని శంకర్ గౌడ్, జిల్లా ఆర్టిఏ సభ్యులు పంతం కృష్ణ, గ్రంథాలయాల డైరెక్టర్ ఆడేపు బాలస్వామి, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు కొలుపుల హరినాథ్,వార్డు కౌన్సిలర్లు బేతి రాములు, రాయపురం నరసింహులు, మాజీ సర్పంచ్ లు, సీస బాలరాజ్ గౌడ్, జంపాల దశరథ, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కుండే సంపత్, బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు సీసా మహేశ్వరి, పత్తి వెంకటేష్, ముదిగొండ శ్రీకాంత్, దయ్యాల సంపత్, ఆలేటి అనిల్ పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కేసీఆర్ అరాచకపాలనకు చరమగీతం పాడాలి

నవతెలంగాణ-బీబీనగర్



తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అరాచక పాలనకు చరమగీతం పాడాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ.శ్యాంమ్ సుందర్‌రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని బోడుకతండాలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.లంబాడీ సామాజికవ ర్గానికి చెందిన ఒక మహిళను రాష్ట్రపతి చేసిన ఘనత బీజేపీకే దక్కిందన్నారు.రాజ్యాంగబద్ధంగా గిరిజనులకు రావాల్సిన అనేక రుణ సదుపాయాలు సౌకర్యాలు కల్పించకుండా కేసీఆర్ గిరిజనులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.గిరిజనబంధు, 12శాతం గిరిజన రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల హామీ ఇచ్చి లబ్ధి పొందిన తర్వాత వాటిని విస్మరించిన గిరిజన ద్రోహి కేసీఆర్ అన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన సుమారు 100 మంది యువకులను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి అంబటి తరుణ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టలఅశోక్, పొట్ట నవీన్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరివెంకటేశం, నాయకులు చేవగోని గణేష్, శ్రీను,నాయక్,బాలునాయక్, సుమన్,ఈశ్వర్, సాయికుమార్, నాగేంద్ర, చంద్రబాను, తదితరులు పాల్గొన్నారు.



బైక్‌ర్యాలీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరి

మహాత్మా జ్యోతిరావుపూలే 197 వ జయంతి ఉత్సవాల సందర్భంగా సోమవారం నిర్వహించే బైక్‌ర్యాలీని జయప్రదం చేయాలని మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి ఉత్సవాల సమన్వయ కమిటీ కన్వీనర్ మాటూరి అశోక్ కోరారు.ఆదివారం స్థానిక మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద బైక్‌ర్యాలీ స్టిక్కర్లను ఆయన ఉత్సవాల సమన్వయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు అన్ని రాజకీయ పార్టీల, కులసంఘాలు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి కార్యప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహాత్మాజ్యోతిరావుపూలే జయంతి ఉత్సవాల సమన్వయ కమిటీ సభ్యులు కొడారివెంకటేష్, రావులరాజు, మాయకృష్ణ, కొత్తబాలరాజు, దేవరకొండ నర్సింహాచారి, పిట్టల బాలరాజు, మచ్చ నర్సింహాగౌడ్, నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, మిర్యాలశ్రీనివాస్, జూకంటి ప్రవీణ్‌కుమార్, చల్లగురుగుల రఘుబాబు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మాజీ శాసనసభ్యులు, బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్యగౌడ్ మాతృమూర్తి బూడిద సత్తెమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఆదివారం కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు, నవతెలంగాణ జర్నలిస్టులు భిక్షమయ్య గౌడ్, కుటుంబ సభ్యులను వారి నివాసం వద్ద పరామర్శించారు. సత్తెమ్మ మరణం పట్ల ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఘనగాని శంకర్ గౌడ్, మొరిగాడి బొందయ్య, మొరిగాడి చంద్రశేఖర్ గౌడ్, గనగాని నరసింహులు, ఘనగాని కిష్టయ్యగౌడ్ , మొరిగాడి బాలరాజు, మొరిగాడి కాటమయ్య, సీసా సత్తయ్య,ఘనగాని రాముగౌడ్, నవతెలంగాణ జర్నలిస్టులు మొరిగాడి మహేష్‌గౌడ్, యేలుగల కుమారస్వామిపటేల్, బీఆర్ఎస్ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు సీసా మహేశ్వరి ప్రభాకర్‌గౌడ్ ఉన్నారు.

తేనెటీగల దాడిలో ఒకరు మృతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



తేనెటీగల దాడిలో ఒకరు మృతి చెందిన సంఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాలో కెళ్తే..మండలకేంద్రానికి చెందిన చెరుకుపల్లి గాలయ్య(30) గ్రామానికి సమీపంలో గల పొట్ట వెంకటేశం వ్యవసాయ భావి వద్ద సేద తీరుతుండగా తేనెటీగలు దాడి చేశాయి.తేనెటీగల దాడికి గురైన గాలయ్య వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు.కుటుంబానికి కాంగ్రెస్ పక్షాన పూలమాలలేసి సంతాపం తెలిపారు.టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చల్లమల కృష్ణారెడ్డి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రములో మండల అధ్యక్షులు ఏపూరి సతీష్ ,గ్రామశాఖ అధ్యక్షులు, జక్కిడి చెంద్రారెడ్డి,మరియు సీనియర్ నాయకులు ఎండి.అక్బర్ అలీ,రాసమళ్ళ యాదయ్య,మందుగుల బాలకృష్ణ , మైలారం రాములు,బీసీ సెల్ మండల అధ్యక్షులు,రతిపల్లి యాదయ్య ,సిలివేరు నర్సింహా,జక్కా నాగభూషణం,మినుగు గోపాల్,మైలారం రాములు,యూత్ అధ్యక్షులు అందె నరేష్,చెక్క విజయ్‌కుమార్,జక్కలి శ్రీశైలం, వార్డ్ సభ్యులు ముస్తఫాఖాన్,పెద్దగోని కృష్ణ,వానమోని వెంకటేష్,అబ్బనగోని వంశీ, అబ్బు, హైమద్, జున్ను, నేనావత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ఆలేరు మున్సిపల్ 10వ వార్డు చెందిన ఏమ్మా భిక్షపతి ఇటీవల, కొన్ని రోజుల కింద అనారోగ్యంతో మృతి చెందాడు.మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలుపుతూ, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వవిఫ్ సునీత మహేందర్‌రెడ్డి రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు పుట్ట మల్లేష్, 10వ వార్డు అధ్యక్షులు కోనపురం నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తివెంకటేష్, వస్పరిశివకుమార్,హేమేందర్,దయ్యాల సంపత్,గూడెపు మాధవ్, ఎమ్మ కల్యాణ్,షాబుద్దీన్, టింకు, జమాల్, భాగ్య తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం నందనం గ్రామంలో 1989-1990 బ్యాచ్ ఏడవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అప్పటి ఉపాధ్యాయులు తాడూరి కిష్టయ్య, మల్లేశం, బాలరాజు, ధనలక్ష్మి, భానుమతి, కృష్ణవేణి లు హాజరై, తమ అమూల్యమైన సందేశాన్ని అందజేశారు.7వ తరగతిలో తెలిసి తెలియని వయస్సులో విద్యార్థి దశలో చేసిన అల్లరి చిల్లర పనులను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గతంలో గురువులపై భయంతో కూడిన భక్తి ఉండేదని, ప్రస్తుత సమాజంలో అవి లేవన్నారు. ప్రస్తుతం పుస్తకాలు బ్యాగులు నిండుతున్నాయి తప్ప విద్యార్థులకు సామాజిక జ్ఞానం ఉండడం లేదన్నారు. పూర్వ విద్యార్థులను కలుసుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.కాగా ఉపాధ్యాయులను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎర్రంబెల్లి మాజీ సర్పంచ్ గొర్ల రాములుయాదవ్, నాగేలి సత్యనారాయణ, గొర్ల వైకుంఠం, రాజు, కమలాకర్‌రెడ్డి, శ్రీనివాస్, బాలనర్సింహ, గణేష్, రమేష్, బాలకృష్ణ, భానుమతి, హంస, శోభారాణి, చంద్రకళ, సుగుణ పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణపనులు ప్రారంభం



నవతెలంగాణ-తుర్కపల్లి

మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.25 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణపనులను ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొమ్మిరిశెట్టి నర్సింహులు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కల్లూరి వెంకటనర్సింహారెడ్డి, రైతు సమన్వయసమితి గ్రామ కోఆర్డినేటర్ కల్లూరి శ్రీనివాసరెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర్లను ఎస్టీలో చేర్చాలి



నవతెలంగాణ-భువనగిరి

స్వాతంత్ర్యం వచ్చి ఎన్నో ఏండ్లవుతున్నా వడ్డెర్ల జీవనం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పల్లపు సమ్మయ్య అన్నారు.ఆదివారం పట్టణకేంద్రంలోని ఎస్ఎల్ఎన్ఎస్ మినీ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఓటర్లు నేటికీ సంచారజీవితం గడుపుతూ విద్యకు ఉపాధికి సామాజిక విడబాటుకు దూరంగా జీవనం సాగిస్తున్నారన్నారు. పాలకులు వడ్డెర్లను ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని ఆరోపించారు.వడ్డెర పిల్లలకు విద్యను అందించడానికి ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరారు.వారికి రాజకీయ అవకాశం కల్పించి వారి ఉన్నతికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు శివరాత్రి లక్ష్మమ్మ రాష్ట్ర కార్యదర్శి ఆలకుంట్లకృష్ణ, జిల్లా అధ్యక్షులు బొంతసుధాకర్, కార్యనిర్వహణ అధ్యక్షులు పల్లపుదుర్గయ్య, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గండికోటహరికృష్ణ, ఓర్సుదుర్గయ్య, వరికుప్పల రాజమల్లు, పల్లపు పాపయ్య, వందిరి సారయ్య, బోదాసు దుర్గయ్య, పాల్గొన్నారు.



బాల్యమిత్రునికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండలకేంద్రానికి చెందిన తోటి స్నేహితుడు చిన్నపాక వెంకటేశ్వర్లుకు 1989-90 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.54,500 ఆర్థికసాయాన్ని ఆదివారం అందజేశారు.తోటి మిత్రున్ని ఆదుకోవడం అభినందనీయమని కాలనీవాసులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు రామిని రమేష్, నకిరేకంటి మొగులయ్య, లాయక్ అలీ, బొడ్డు భిక్షం, పి.హరికృష్ణ, పొట్లపల్లి శ్రీధర్, రామిని లక్ష్మణ్, భావండ్ల పల్లి సత్యనారాయణ, కె.సురేందర్‌రెడ్డి, బొడ్డురాములు, బి.రాములు, పాతూరి కృష్ణ, నల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వడపర్తి గ్రామశాఖ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలంలో వడపర్తి గ్రామంలో మండల కాంగ్రెస్ కోర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నూతన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా జిన్నా సత్తయ్య ఉపాధ్యక్షులుగా ఉద్దే మారి రవి, ప్రధాన కార్యదర్శిగా ఉద్దె మారి సంజీవ, కార్యదర్శిగా జూపల్లి శేఖర్, కోశాధికారిగా బొబ్బిలి జగత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా కోర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రానున్న రోజులలో కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేయాలని భువనగిరి నియోజకవర్గంలో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలకోర్ కమిటీ సభ్యులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, చిక్కుల వెంకటేశం, ఎల్లాంల జంగయ్యయాదవ్, మట్ట శంకర్‌బాబు, పాశంశివానంద్, విటల్,వెంకటేశం పాల్గొన్నారు.

ఆలే నరేంద్ర వర్ధంతి

- 10వ రోజు కొనసాగిన నిరాహార దీక్ష



ఆలేరుటౌన్:మండలకేంద్రంలో ఆదివారం రైల్వే గేట్ ఆవరణలో మాజీ కేంద్రమంత్రి ఆలే నరేంద్ర వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.రిలే నిరాహార దీక్ష శుక్రవారం 10 రోజులకు చేరిందని నిర్వాహకులు తెలిపారు.బీజేపీ కార్యదర్శి అయిలీ సందీప్, బీజేవైఎం నాయకులు, చంద్రగిరి వెంకటేష్ , గజరాజుల శంకరకు సముద్రాల కల్పన, చిరిగే శ్రీనివాస్, బడుగు జహంగీర్అండర్ పాస్ నిర్మాణ కమిటీ కన్వీనర్ బందెల సుభాష్ పూలమాలలేసి దీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కటకం రాజు,కళ్లెం రాజు,పగడాల శ్రీనివాస్, జిల్లా నాయకులు తోట మల్లయ్య,పట్టణ ఉపాధ్యక్షులు జట్ట సిద్ధులు, మహిళా మోర్చా అధ్యక్షురాలు చింతకిందికీర్తి, పబ్బోజు విజయ,మల్‌రెడ్డి నర్సింహారెడ్డి, పత్తి రాములు అయిలి సందీప్, కుడికాల మురళి, కటకం వెంకటేష్, జూకంటి సిద్ధులు, పూల హనుమంతు, చిట్టి మల్ల సిద్ధులు,చింత కింది భాస్కర్, సుంకి శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు.

ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-భువనగిరి

ఎన్ఎస్‌యూఐ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ జెండాను ఆదివారం ఆవిష్కరించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు, జిల్లా కార్యదర్శులు రేగు రమేష్, భువనగిరి ఉపేందర్, పాండాల శరత్, ఎండి. మసూద్, సాయి నిఖిల్, శ్యామల సాయి పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : మండలకేంద్రంలో ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావం దినోత్సవం పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ కార్యాలయం ఆవరణలో జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ, మండల అధ్యక్షులు ఎండి జావేద్, సుంకరి విక్రమ్, ఉపాధ్యక్షులు బాస్కర్, మైనారిటీ జిల్లా సెక్రెటరీ మక్సుద్, ఆలేర్ టౌన్ యూత్ నాయకులు నవీన్, నాగరాజు, తేజ ,నవ్య, మౌనిక ,కీర్తన ,మహేశ్వరి, మధు, ప్రియాంక, మౌనిక, దివ్య, రేఖ, సరిత ,ఉమా తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరులో ఈస్టార్ పండుగ

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని కొల్లూరు గ్రామంలో బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా ఏసుక్రీస్తు సిలువ పైన మరణించి తిరిగి మూడవ రోజులు లేచిన రోజును ఈ స్టార్ పండుగ అని సంఘ కాపరి జాన్ అన్నారు.ఈ సందర్భంగా ప్రేమ విందు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు జోసెఫ్, బాబు, దేవదానం, మల్లేష్, మధు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జానయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



పెన్‌పహాడ్

ఘనంగా ఈస్టర్ వేడుకలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఈస్టర్ పర్వదినాన్ని ఆదివారం మండలంలోని వివిధ చర్చీల్లో ఘనంగా జరుపుకున్నారు. మానవాళి కోసం శిలువలో ప్రాణత్యాగం చేసిన యేసుక్రీస్తు మూడో రోజు సమాధి నుండి సజీవంగా తిరిగి లేచిన దినాన్ని ఈస్టర్ పండుగగా క్రైస్తవులు జరుపుకుంటారు. ఈ సందర్భంగా పలు చర్చలలో ప్రత్యేక ప్రార్థనలు



గరిడేపల్లి

నిర్వహించారు. అనంతరం చర్చ్ పాస్టర్లు ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. మండల పరిధిలోని అనంతారం గ్రామంలో పాస్టర్ల ఫెలోషిప్ మండల అధ్యక్షుడు పేరాల రాజారత్నం, చీదెళ్ల గ్రామంలోని పెనుయేలు వర్షిప్ సెంటర్ నందు పాస్టర్ జేజే. సామ్యూల్ సన్, మండల పరిధిలోని దుపహాడ్ గ్రామములోని గ్రేస్ డైమండ్ ఎవాంజెలికల్ చర్చిలో పాస్టర్ జాన్ ప్రకాష్, ఎల్జెఆర్ మెమోరియల్ పాస్టర్ ఇమ్మానుయేలు క్రీస్తు బోధ చేశారు.

గరిడేపల్లి : ఈస్టర్ పర్వదినాన్ని ఆదివారం మండలంలోని వివిధ చర్చిలలో ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలోని మంచి కాపరి సంఘం చర్చిలో పాస్టర్ పోరండ్ల ఇమ్మానుయేలు ఆధ్వర్యంలో అద్భుతమైన స్తుతి ఆరాధన నిర్వహించి ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్మానియేలు మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేసి, ప్రేమ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పుల్లయ్య, గాబ్రియేలు, అంజి, శ్రీను, రాజు, సైదులు, ఉపేందర్, సంధ్య, ధనమ్మ అరుణ, స్వప్న కవిశ్రీలేఖ, సరిత, కవిరీతిక, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా శ్రీనివాస్



నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ పూర్తి స్థాయి ఇన్‌చార్జిగా పిల్లుట్ల శ్రీనివాస్ నియామకం చేస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారని ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఈ పదవి అప్పగించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఈనెల 16న జరిగే బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ ఆత్మీయ సమ్మేళనానికి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని 22వ వార్డు కౌన్సిలర్ కోట మధు పిలుపునిచ్చారు. ఆదివారం ఆత్మీయ సమ్మేళనం విజయవంతానికై వార్డులో మహిళ నాయకుల తో కలిసి గడప, గడప తిరుగుతూ బొట్టు పెట్టి ఇంట్లో శుభాకార్యం మాదిరిగా ఆత్మీయంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగే కోదాడ పట్టణ ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుడు ఈదా నాగిరెడ్డి, రైతు సంఘం నాయకులు పెద్దలు రణబోతు సత్యనారాయణరెడ్డి, తొగరు కృష్ణయ్య, దొంగిరి సుధాకర్, వార్డు ఉపాధ్యక్షుడు పిల్లుట్ల కృష్ణ, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బొర్ర వంశీ నాని, వార్డు ప్రధాన కార్యదర్శి రాచకొండ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని బొమ్మకల్లు గ్రామానికి చెందిన కొమ్ము జానయ్య ఆటో ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు ఆదివారం బొమ్మ కళ్ళు గ్రామానికి చేరుకొని జానయ్య కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే తో పాటు మండల ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు



జానయ్య కుటుంబానికి ఐదు వేయిలు, గ్రామ సర్పంచ్ మారుతి వెంకటరెడ్డి ఐదు వేయిల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, కేసాని పూర్ణయ్య, మండలానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.



నేతి విద్యాసాగర్‌ను కలిసిన గంగాధర్‌రావు

నవతెలంగాణ-నకిరేకల్

శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మెన్ నేతి విద్యాసాగర్‌ను ఆదివారం నకిరేకల్‌లోని ఆయన నివాసంలో బీఆర్‌ఎస్ నాయకులు బాచుపల్లి గంగాధర్‌రావు మర్యాద పూర్వకంగా కలిశారు.

ప్రమాదవశాత్తు గీత కార్మికునికి గాయాలు

నవతెలంగాణ-నకిరేకల్



శాలిగౌరారం మండలం వల్లాల గ్రామానికి చెందిన భూపతి కిష్టయ్యగౌడ్ శనివారం రాత్రి తన వ్యవసాయ క్షేత్రంలో తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా కాలుజారి కింద పడిపోయాడు. ప్రమాదవశాత్తు కుడికాలు పూర్తిగా విరిగిపోయింది. జరిగిన ప్రమాదాన్ని చూసిన తోటి గీతా కార్మికులు కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించగా వారు వచ్చి వెంటనే నల్లగొండ జిల్లా కేంద్రంలోని లీలావతి ఆస్పత్రిలో చేర్పించి వైద్య చికిత్స అందిస్తున్నారు. తాటిచెట్టుపై నుండి కిందపడి గాయాలపాలైన గీత కార్మికుల కుటుంబాన్ని ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-చండూర్



మున్సిపల్ కేంద్రంలో ఎన్‌ఎస్‌యూఐ 53వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చండూర్ మున్సిపల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్ సాగర్ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కల్లెట్ల మారయ్య సాగర్, మల్లూరుకర్ దేవా, బొమ్మకంటి శేఖర్, శ్రీను, గండూరి నర్సింహ, చొప్పరి లింగయ్య, మహమ్మద్ జన్ను, వేంపాటి సంతోష్, సోము లింగస్వామి, భూషిపాక శంకర్, ఆవుల అశోక్, చొప్పరి రాజు తదితరులు పాల్గొన్నారు.



తెగిన విద్యుత్ వైర్.. తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

విద్యుత్ స్తంభం పైనుంచి వైరు తెగిపడిన సంఘటన ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలో జరిగింది. స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద ఉన్న శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయం ముందు భాగంలో ఉన్న విద్యుత్ స్తంభం వైర్ ఉదయం 12 గంటల సమయంలో తెగి కింద పడిపోయింది. దీంతో అదే సమయంలో అక్కడ ప్రజలు ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పినట్లయింది. దీంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

మహేందర్‌రెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ-ఆలేరురూరల్

తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ సమక్షంలో ఆదివారం కొలనుపాక ముదిరాజ్‌సంఘం ఆధ్వర్యంలో డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గుర్రాలబాలకృష్ణ, సిద్ధిరాములు, శంకరయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని అమ్మనబోలు గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకులు కానుగుల భిక్షపతి రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్ ఆదివారం పరామర్శించారు.రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జొరుగుఎల్లేష్, బబ్బూరి అశోక్, చంద్రశేఖర్‌రెడ్డి,శ్రీధర్‌రెడ్డి, బాలరాజు, పాండురంగారెడ్డి, మహేందర్, కృష్ణ, ఉదయ్‌కిరణ్, భిక్షపతి,నర్సింహులు, యాదగిరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభ్యుని జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో ఎల్లమ్మ దేవాలయం ఆవరంలో వార్డు సభ్యులు జంగా పరుశరాములు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.శాలువాగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుర్రాల బాలరాజు, రాఘవపురం గ్రామ శాఖ అధ్యక్షులు కరికమల్లేష్,మిట్టపల్లి వీరస్వామి, బల్లెపు సంపత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు పునరుత్తన పండుగ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి సీఎస్ఐ ఎస్ట్ థామస్‌చర్చిలో నందు ఈస్టర్ పండుగను పురస్కరించుకొని మృత్యుంజయుడైన ఏసుక్రీస్తును ఆరాధనలు ఆదివారం ఘనంగా జరిపించారు. పాస్టర్ రేవ, సుదర్శన్ గురువులు, వైస్‌చైర్మెన్ డయాసిస్ ఆఫ్ కరీంనగర్ వాక్య సందేశాన్ని అందించారు. క్రీస్తు పునరుత్థానము ద్వారా మానవాళి అందరికీ సంతోషము, బలము, శాంతి సమాధానం, క్రీస్తును విశ్వసించుట ద్వారా మానవాళి అందరికీ కూడా వారి మరణానంతము రక్షణ విమోచన కలుగుతారని వారి సందేశం ద్వారా తెలియజేశారు.

అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణపనుల పరిశీలన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో ఆదివారం శరవేగంగా నిర్మితమవుతున్న హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణపనులను ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పరిశీలించారు.నిర్మాణ పనులలో తీసుకుంటున్న జాగ్రత్త చర్యల గురించి నిర్మాణ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఆలయ నిర్మాణపనులలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ కమిటీ చైర్మెన్ మొరిగాడి వెంకటేష్, ముఖ్య సలహాదారు యేలగల చంద్రమౌళి, పాసికంటి శ్రీనివాస్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం చేసిన కుంభం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మున్సిపాలిటీపరిధిలోని18వ వార్డులో ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు, అనారోగ్యంతో కుటుంబాన్ని పోషించలేని పరిస్థితిలో ఉన్న కుటుంబాలకు, కుటుంబానికి ఏ ఆధారం లేని వాళ్లకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆర్థికసాయాన్ని కాంగ్రెస్ 18 వ వార్డు ఇన్‌చార్జి ఎడమ ప్రవీణ్ ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో అందెసాయి, చిటకొండూర్ నిఖిల్, వరుస విక్రం, వరుస కిరణ్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర స్థాయి సమావేశానికి తరలిన నాయకులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సీపీఐ,సీపీఐ(ఎం) రాష్ట్ర సదస్సుకు మండలకేంద్రం నుండి ఆ పార్టీ శ్రేణులు తరలివెళ్లారు.తరలిన వారిలో ఆలేరు పట్టణ మండల కమిటీ నాయకులు ఎంఎ ఇక్బాల్, దూపటివెంకటేష్, డీవైఎఫ్ఐ పట్టణ ప్రధానకార్యదర్శి భువనగిరి గణేష్, మిట్ట శంకరయ్య, సంగిరాజు ఉన్నారు.